RNI-TELTEL/2017/72695

30 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :207

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## త్వరలోనే కేసీఆర్ కొత్త పథకాలు ప్రకటిస్తారు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** త్వరలోనే సీఎం కేసీఆర్ కొత్త పథకాలను ప్రకటిస్తారని మంత్రి హరీశ్ రావు అన్నారు. యాదాద్రి జిల్లా రామన్న పేటలో పల అభివృద్ధి కార్యక్రమాలనుప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన కాంగ్రెస్, బీజేపీ దిమ్మతిరిగేలా బీఆర్ఎస్ మేనిఫేస్టో ఉంటుందన్నారు. త్వరలోనే సీఎం కేసీఆర్ ఆ శుభవార్త చెబుతారన్నారు. నాడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన అంటే..నేడు సర్కారు దవాఖానకు పోత అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ కు 30, 40 నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు లేరన్నారు. ఇక్కడి నాయకుడు ఒకరు 24 గంటల కరెంట్ రావడం లేదంటున్నాడని.. అందులో

వివరాలు 2లో..

## హైదరాబాద్ కు ఈసీ.. రెండు నెలల్లోనే ఎన్నికలకు చాన్స్




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కేంద్ర ఎన్నికల అధికారుల బృందం త్వరలో రాష్ట్రం లో పర్యటిస్తుందని.. కావాల్సిన సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలని సీఎస్ శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. పలు శాఖల అధికారులతో ఆమె సెక్రటేరియట్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. వచ్చే నెల మూడో తేది నుంచి కేంద్ర బృందం హైదరాబాద్ లో పర్యటిస్తుందని.. ఎన్ ఫోర్స్ మెంట్ ఏజెన్సీలు, కలెక్టర్లు,

వివరాలు 2లో..

### ఆ మూడు పార్టీలూ ఒకటే.. ఇదే వ్యూహం

బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీలు ఒకే తాను ముక్కలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పదేపదే ప్రస్తావించారు. ఇటీవల తుక్కుగూడలో జరిగిన సభలోనూ ఇదే ఆరోపించారు. మైనార్టీల భద్రత విషయంలో ఎంఐఎం పార్టీ ద్వంద్వ నీతి అవలంబిస్తోందని, బీఆర్ఎస్‌కు మద్దతు తెలపడంతోపాటు బీజేపీకి అనుకూలించేలా మజ్లిస్ వ్యవహరిస్తోందని కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తోంది. అందువల్ల కాంగ్రెస్ పార్టీకే మైనార్టీలు మద్దతుగా నిలవాలని హస్తం పార్టీ నేతలు కోరుతున్నారు.

# ఓల్డ్ సిటీపై కాంగ్రెస్ ఫోకస్

## ఎంఐఎం టార్గెట్‌గా వ్యూహం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నేతల చేరికలతో ఫుల్‌జోష్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇదే ఉత్సాహన్ని కంటిన్యూ చేస్తూ అధికార బీఆర్ఎస్ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేసేలా ప్రణాళికలు రచిస్తోంది. రాష్ట్రమంతటా బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీస్తూనే ఆ పార్టీకి మద్దతుగా నిలుస్తున్న ఎంఐఎంపైనా గురిపెట్టడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతున్నది. రాబోయే ఎన్నిక్లలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నామని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ బహిరంగంగానే ప్రకటన చేయడంతోపాటు కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ఓల్డ్ సిటీపై ఫోకస్ పెట్టింది. రాబోయే అసెంబ్లీ ఎన్నిక్లలో ఓల్డ్ సిటీలో కాంగ్రెస్ వర్సెస్ కైట్ అన్నట్లుగా పోరు రసవత్తరంగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**మైనార్టీ నేతలకు గాలం**

ప్రస్తుతం టీ కాంగ్రెస్ బీఆర్ఎస్, బీజేపీలోని అసంతృప్త నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తోంది. ఇప్పటికే పలువురు నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకోగా మరికొందరు హస్తంతో చేతులు కలిపేందుకు సిద్ధం అవుతున్నారు. తాజాగా.. ఓల్డ్ సిటీపై కాంగ్రెస్ కన్నేయడం ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఇటీవల హైదరాబాద్ వేదికగా జరిగిన సీడబ్ల్యూసీ సమావేశాల సమయంలో ఓల్డ్ సిటీకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, మస్కతి డెయిరీ చైర్మన్ అలీ బిన్ ఇబ్రహీం మస్కతిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. పాతబస్తీలో స్థానికంగా పలుకుబడి ఉన్న మహ్మద్ అయూబ్ ఖాన్ అలియాస్ అయూబ్ తన కుమారులు షాబాజ్ ఖాన్, అర్బాజ్ ఖాన్‌తో కలిసి పార్టీలో చేరారు. ఇదే బాటలో టీడీపీ నేత, మాజీ కార్పొరేటర్ ముజఫర్ అలీఖాన్ సైతం కాంగ్రెస్ గూటికి చేరుతారనే ప్రచారం వినిపిస్తోంది. వీరితోపాటు మరికొంత మంది నాయకులను పార్టీలో చేర్చుకునేలా కాంగ్రెస్ ప్రయత్నాలు ప్రారంభించింది.



## ఇండియా కూటమి ధర్మానికి కట్టుబడి ఉన్నం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఇండియా కూటమికి మద్దతివ్వడానికి తమ పార్టీ కట్టుబడి ఉందన్నారు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్. డ్రగ్స్ కేసులో కాంగ్రెస్ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ సింగ్ ఖైరా అరెస్టయిన తర్వాత కాంగ్రెస్, ఆప్ మధ్య విభేదాలు వచ్చాయి. ఈ క్రమంలో స్పందించిన

వివరాలు 2లో..

## దేశంలో లక్షకు చేరువైన డెంగ్యూ కేసులు..

### రాష్ట్రాలను అలర్ట్ చేసిన కేంద్రం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశంలో డెంగ్యూ రోజురోజుకు విజృంభిస్తోంది. ఈరోజు వరకు డెంగ్యూ కేసులు దాదాపు లక్షకు చేరువయ్యాయి. దీంతో అన్ని రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్ జారీ చేసింది. డెంగ్యూ నివారణ, నియంత్రణ మార్గదర్శకాలు పాటించాలని కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించారు. 2023లో 95 వేల

వివరాలు 2లో..

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

### దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం

### నిన్న రాజ్యాంగ సవరణ బిల్లుపై సంతకం చేసిన ఉపరాష్ట్రపతి

### ఈ రోజు ఆమోదముద్ర వేసిన రాష్ట్రపతి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పార్లమెంట్ లో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేశారు. కొత్త పార్లమెంట్ భవనంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఉభయ సభలు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఇప్పుడు రాష్ట్రపతి ఆమోదముద్ర పడటంతో చట్టంగా రూపుదాల్చింది. ఈ మేరకు శుక్రవారం కేంద్ర

వివరాలు 2లో..

## అక్టోబర్ 1న పాలమూరుకు.. 3న ఇందూరుకు..

## ప్రధాని తెలంగాణ పర్యటన ఖరారు..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ టూర్ షెడ్యూల్ ఖరారైంది. అక్టోబర్ 1, 3వ తేదీల్లో ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించబోతున్నారు. అక్టోబర్ 1న మహబూబ్‌నగర్‌లో పర్యటించనున్న ప్రధాని..ఆ తర్వాత 3వ తేదీన నిజామాబాద్‌లో పర్యటించనున్నారు. ముందుగా పాలమూరుకు.. ప్రధాని మోదీ అక్టోబర్ 1వ తేదీన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రత్యేక

వివరాలు 2లో..

## బీఆర్ఎస్ వస్తే స్కీంలు.. కాంగ్రెస్ వస్తే స్కాంలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే స్కీములు..కాంగ్రెస్ వస్తే స్కాములని విమర్శించారు మంత్రి కేటీఆర్. ఓటుకు నోటు దొంగ చేతికి రాష్ట్ర పగ్గాలు అప్పగిస్తే రాష్ట్రంలో ఏటూ జడ్ స్కాములేనని ఆరోపించారు. కాంగ్రెస్ వస్తే సంవత్సరానికో ముఖ్య మంత్రి మారుతారని.. సీల్డ్ కవర్ సీఎంలు వస్తరని ఎద్దేవా చేశారు. వనపర్తి పదేళ్ల ప్రగతి మహాసభలో మాట్లాడిన కేటీఆర్.. గ్యారంటీ, వ్యారంటీ లేని పార్టీ కాంగ్రెస్ అని.. పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 24 గంటల

వివరాలు 2లో..

## 2024లో జమిలి ఎన్నికలు సాధ్యం కాదన్న లా కమిషన్!


### పూర్తి నివేదికకు సమయం పడుతుందన్న న్యాయ కమిషన్ అధ్యక్షుడు

వివరాలు 2లో..

### ప్రస్తుతం నివేదిక తయారీ ప్రక్రియ సాగుతోందని వెల్లడి

### సాధ్యాసాధ్యాల పరిశీలన ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని వెల్లడి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** 2024లో ఇప్పటికిప్పుడు జమిలి ఎన్నికలు సాధ్యంకాదని లా కమిషన్ అభిప్రాయపడినట్లుగా తెలుస్తోంది. జమిలి నిర్వహణకు సంబంధించి సాధ్యాసాధ్యాల పరిశీలన ప్రక్రియ కొనసాగుతోందని న్యాయ కమిషన్ అధ్యక్షుడు జస్టిస్ రితు రాజ్ అవస్థి వెల్లడించారు. పూర్తి నివేదికకు కొంత సమయం అవసరమన్నారు. ప్రస్తుతం నివేదిక తయారీ ప్రక్రియ జరుగుతోందన్నారు. మరోవైపు, జమిలి నిర్వహణకు రాజ్యాంగపరమైన సవరణలు చేయాలని లా కమిషన్ తన నివేదికలో సూచించనుందని ఆ వర్గాల సమాచారం. జమిలి ఎన్నికల




## మేనకా గాంధీపై ఇస్కాన్ రూ.100 కోట్ల పరువు నష్టం దావా

### ఇస్కాన్ గోవులను అమ్ముకుంటోందని ఆరోపించిన మేనకా గాంధీ

### ఇప్పటికే ఆరోపణలను ఖండించిన ఇస్కాన్

### తాజాగా రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసులు పంపిన ఇస్కాన్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తమపై బీజేపీ ఎంపీ మేనకా గాంధీ చేసిన ఆరోపణలను ఇస్కాన్ తీవ్రంగా పరిగణించింది. ఆమెపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేసింది. గోశాలల్లోని గోవులను ఇస్కాన్ కబేళాలకు అమ్ముకుంటోందని మేనకా గాంధీ ఆరోపించారు. ఈ ఆరోపణలను ఇస్కాన్ ఖండించింది. ఆమె వ్యాఖ్యలు భక్తులను తీవ్రంగా గాయపరిచాయి. ఈ నేపథ్యంలో రూ.100 కోట్ల పరువునష్టం నోటీసులు పంపించింది. కోల్‌కతాలోని ఇస్కాన్ ఉపాధ్యక్షుడు రాధారమణ్ దాస్ మాట్లాడుతూ.. మేనకా గాంధీ వ్యాఖ్యలు దురదృష్టకరమని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్కాన్ భక్తులను ఆమె వ్యాఖ్యలు బాధించాయని, ఆమెకు వంద కోట్ల పరువు నష్టం నోటీసులు పంపించామన్నారు. ఆమె చేసిన నిరాధార ఆరోపణలపై తాము అన్ని విధాలుగా న్యాయపరంగా పోరాడుతామన్నారు.

వివరాలు 2లో..

# అక్టోబర్ 1న పాలమూరుకు.. 3న ఇందూరుకు..
# ప్రధాని తెలంగాణ పర్యటన ఖరారు..

- మొదటి పేజి తరువాయి
విమానంలో రానున్నారు. అక్టోబర్ 1 మధ్యాహ్నం 1:30 గంటలకు ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో మహబూబ్?నగర్‌కు వెళ్తారు. మధ్యాహ్నం 2:05 గంటలకు మహబూబ్?నగర్‌కు చేరుకుని 2:15 నుంచి 2:50 వరకు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు సభ ముగించుకుని హెలికాప్టర్?లో శంషాబాద్? విమానాశ్రయానికి వెళ్తారు. సాయంత్రం 4.45 గంటలకు ఢిల్లీకి తిరిగి పయనం అవుతారు.
తర్వాత ఇందూరుకు..
అక్టోబర్ 3వ తేదీన ప్రధాని మోదీ కర్ణాటక రాష్ట్రం బీదర్ నుంచి హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 2:55కి నిజామాబాద్?కు చేరుకుంటారు. 3 గంటల నుంచి 3:35 వరకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేస్తారు. ఆ తర్వాత 3:45 నుంచి 4:45 వరకు జరిగే బహిరం గ సభలో పాల్గొంటారు. ప్రధాని మోదీ బహిరంగ సభను ముగించుకుని సాయంత్రం 5 గంటలకు నిజామబాద్ నుంచి హెలికాప్టర్‌లో బీదర్ బయలుదేరి వెళ్తారు.

**మోదీ చేయనున్న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు..**

నాగ్‌పూర్ –విజయవాడ ఎకనామిక్ కారిడార్‌కు సంబంధించి రూ. 6400 కోట్ల రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపన
హైదరాబాద్ వైజాగ్ కారిడార్‌కు సంబంధించిన %చీఎ–365దీదీ% రహదారి ప్రాజెక్ట్‌లో 59 కి.మీ పొడవు గల సూర్యాపేట నుంచి ఖమ్మం వరకు నాలుగు లేనింగ్‌లకు రూ. 2460 కోట్ల భారతమాల పరియోజన కింద అభివృద్ధి చేయబడిన రహదారి ప్రారంభం
రూ. 500కోట్లతో '37 కిలో మీటర్ల జక్లెయిర్ %––% కృష్ణా కొత్త రైల్వే లైన్ కు శంకుస్థాపన
కర్ణాటకలోని హాసన్ నుండి చెర్లపల్లి వరకు ఆయిల్ అండ్ గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టుకు రూ. 2710 కోట్లతో శంకుస్థాపన
కృష్ణపట్నం నుండి హైదరాబాద్ (మల్కాపూర్) వరకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క రూ. 1940 కోట్ల మల్టీ–ప్రొడక్ట్ పెట్రోలియం పైప్‌లైన్ కు శంకుస్థాపన
హైదరాబాద్ యూనివర్సిటీలో ఐదు కొత్త భవనాలను ప్రారంభం..

# దేశంలో లక్షకు చేరువైన డెంగ్యూ కేసులు..

- మొదటి పేజి తరువాయి
కేసులు ఈ సంవత్సరంలో దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు 95 వేల డెంగ్యూ కేసులు నమోదవ్వగా.. 91 మంది మరణించారు. పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, జార?ండ్ లో డెంగ్యూ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. ముంబైలో గత మూడునెలల్లో 3 వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో డెంగ్యూ కేసులు రోజురోజుకు పెరుగుతుండడం ఆందోళన కల్గిస్తోంది. నెల వయసున్న చిన్నారుల నుంచి వయోవృద్ధుల దాకా డెంగ్యూ బారిన పడుతున్నారు. దీంతో ఆస్పత్రులకు జనం క్యూ కడుతున్నారు.

**డెంగ్యూ లక్షణాలు ఇవే..**

డెంగ్యూ జ్వరం దోమల ద్వారా సంక్రమించే వైరల్ వ్యాధి. ప్రధానంగా ఈడిస్ దోమల ద్వారా వ్యాపిస్తుంది. డెంగ్యూ సోకిన సమయంలో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కీళ్లు, కండరాల నొప్పి, దద్దుర్లు, ఫ్లూ వంటి లక్షణాలుంటాయి. డెంగ్యూ సోకిన సమయంలో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కీళ్లు, కండరాల నొప్పి, దద్దుర్లు, ఫ్లూ వంటి లక్షణాలుంటాయి. తీవ్రమైన సందర్భాల్లో.. డెంగ్యూ హెమరేజిక్ జ్వరానికి దారితీస్తుంది. ఇది ప్రాణాంతక పరిస్థితిని తలెత్తుతుందని వైద్యులు పేర్కొంటున్నారు.జాగ్రత్తలు తప్పనిసరిమనం నివసించే ప్రాంతాల్లో.. దోమలు పెరగకుండా చూసుకోవాలి. దోమలు నిలకడగా ఉన్న నీటిలో సంతానోత్పత్తి చేస్తాయి. పూల కుండీలు, కుండీలు, బకెట్‌లు వంటి వాటిలో నీటిని నిల్వలేకుండా చూసుకోవాలి. అలాగే దోమల బెడదను తగ్గించకునేందుకు ఇంటి పరిసరాల్లో ఎలాంటి నీటి నిల్వకుండా చేసుకోవాలి. దోమలు వ్యాప్తిచెందకుండా ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

# బీఆర్ఎస్ వస్తే స్కీంలు.. కాంగ్రెస్ వస్తే స్కాంలు

- మొదటి పేజి తరువాయి
కరెంట్ పోయి 3 గంటల కరెంటు వస్తదని చెప్పారు. పాలమూరును సర్వనాశనం చేసింది కాంగ్రెస్సేనని విమర్శించారు కేటీఆర్. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వనపర్తిని పట్టించుకోని చిన్నారెడ్డి ఇపుడు సన్నాయి నొక్కులు తొక్కుతున్నారని మండిపడ్డారు. ఏపీ నీళ్లు తీస్కపోతుంటే హారతి పట్టింది కాంగ్రెస్ లీడర్లు కాదా అని ప్రశ్నించారు. నీళ్లిచ్చింది బీఆర్ఎస్...కన్నీళ్లిచ్చింది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ అంటేనే కరువులు కన్నీళ్లని ఎద్దేవా చేశారు. అభివృద్ధిలో సిద్దిపేట, సిరిసిల్లతో వనపర్తి పోటీపడుతోందన్నారు కేటీఆర్. వనపర్తికి మెడికల్ కాలేజీలు,నర్సింగ్ కాలేజీలు వచ్చాయన్నారు. 60 ఏళ్లలో చేయలేనిది 9 ఏళ్లలో చేశామని చెప్పారు. ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతయ్యేలా ఓట్లు వేయాలన్నారు. సిరిసిల్ల,సిద్దిపేటలో వచ్చినట్టే వనపర్తిలో మెజారిటీ రావాలన్నారు. నిరంజన్ రెడ్డిని రికార్డ్ మెజారిటితో గెలిపించాలని కోరారు. వనపర్తిని జిల్లాను చేసిన ఘనత కేసీఆర్ దేనన్నారు. వనపర్తిలో రూ.650 కోట్లతో రోడ్లు, రూ. 62 కోట్లతో నూతన కలెక్టరేట్ ను నిర్మించుకున్నామని తెలిపారు.
పాలమూరుది 60 ఏళ్ల అరిగోస అని గతంలో కాంగ్రెస్ పాలకులు పాలమూరు జిల్లాకు మంచినీళ్లు కూడా ఇవ్వలేదన్నారు. ప్రతియేటా 4 లక్షల మంది పాలమూరు బిడ్డలు వలస వెళ్లేవారని చెప్పారు. ఏపీ,తెలంగాణకు ఇష్టం లేని పెళ్లి చేసింది కాంగ్రెస్సేనని చెప్పారు.

# ఎన్ని స్కీమ్‌లు వదిలినా కేసీఆర్‌ను ప్రజలు నమ్మరు : ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



తెలంగాణలో కరెంట్ సమస్య తీవ్రంగా ఉందన్నారు కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ఉన్నా.. లేనట్లేనని, ఆయనకు సబ్జెక్టు లేదన్నారు. సీఎం కేసీఆర్ జ్వరంతో ఉంటే మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఎందుకు సమీక్ష చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ వైరల్ ఫివర్ నుంచి కోలుకోవాలని ఆకాంక్షించారు కోమటిరెడ్డి. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంకా కొత్తగా ఎన్ని స్కీమ్ లు వదిలినా ప్రజలు నమ్మరని చెప్పారు. దళితుల భూములను లాక్కున్న ఘనత కేసీఆర్ దే అన్నారు. కర్ణాటకలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలను తనతో వస్తే తీసుకెళ్లి చూపిస్తానని, స్పెషల్ ఫ్లైట్ పెడుతానని చెప్పారు. కాంగ్రెస్ లో కొత్త మనోహర్ రెడ్డి ఎవరో తనకు తెల్వదన్నారు. అరున్నర అడుగులు ఉన్న హరీష్ రావు తమ పార్టీ కాంగ్రెస్ గురించి మాట్లాడుతున్నారని సెటైర్ వేశారు. దళిత బంధులో 30 పర్సెంట్ కమీషన్ గురించి చెప్పవా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అంటే బొందల రాష్ట్ర సమితి అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో ఎందుకు పోటీ చేయవని ప్రశ్నించారు. కాంగ్రెస్ వాళ్లు రూ.10 కోట్లకు టికెట్లు అమ్ముకుంటున్నారంటూ హరీష్ రావు పనికి మాలిన మాటలు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో 24 గంటల పాటు కరెంటు ఇస్తే తాను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయనని స్పష్టం చేశారు. వరి పంటలు కోతకు వస్తున్న సమయంలో.. కరెంట్ లేక పంట చెన్లు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసారి సరిగా వానలు లేవని, కరెంటు ఇవ్వాలని కోరారు.
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను వంద రోజుల్లో నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఒకవేళ హామీలు అమలు చేయకపోతే.. తమలాంటి వాళ్లు ప్రభుత్వంలో నుంచి వెళ్లిపోతామన్నారు. కేసీఆర్ మాదిరిగా దుబారా ఖర్చులు చేయబోమన్నారు. దళితులకు రూ.10 లక్షలు ఇచ్చే సరికి ఎంత టైం పడుతుందని ప్రశ్నించారు. రాష్ట్ర ఉద్యోగుల జీతాలు ప్రతినెల15వ తేదీ ఇస్తున్నారని చెప్పారు. ఝార?ండ్ వంటి రాష్ట్రంలో 1వ తేదీనే జీతాలు
పడుతున్నాయని చెప్పారు. ధనిక రాష్ట్రం తెలంగాణలో 16 నెలల నుంచి 1వ తేదీనే జీతాలు పడడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా డబ్బులు దోచుకున్నారని, ఈ విషయంపై కేంద్రానికి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు లేవన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉండి ఉంటే.. ఐటీ విషయంలో ఇంకా ఎక్కువ కంపెనీలు వచ్చేవని, బీఆర్ఎస్ వాళ్ల తీరుతో కొన్ని కంపెనీలు వెనక్కి పోయాయని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో వచ్చిన ఔటర్ రింగ్ రోడ్డు, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, సెజ్ ల వాళ్ల హైదరాబాద్ అభివృద్ధి జరుగుతోందన్నారు. పరీక్షల నిర్వాహణలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్?పీఎస్?సీ ) పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. పరీక్ష నిర్వహణ చేత కావడం లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక.. పారదర్శకంగా పరీక్షలను నిర్వహిస్తామన్నారు.

# ప్రయాణికులకు శుభవార్త... దసరాకు స్పెషల్ రైళ్లు ప్రకటించిన రైల్వే శాఖ

**సమీపిస్తున్న దసరా సీజన్**

**సొంతూళ్లకు వెళ్లేందుకు జనాల ప్రయత్నాలు**

**రిజర్వేషన్లకు గిరాకీ**

**రద్దీని దృష్టిలో ఉంచుకుని స్పెషల్స్ నడపాలని రైల్వే శాఖ నిర్ణయం**

దసరా పండుగ తెలుగు రాష్ట్రాల్లో ఎంతటి శోభను తీసుకువస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రతి ఒక్కరూ సొంత ఊళ్లో అయిన వాళ్ల మధ్య విజయదశమి వేడుకలు జరుపుకోవాలని
ల కోరుకుంటారు. ఉపాధి కోసం వలస వెళ్లినవాళ్లు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడినవాళ్లు దసరాకు సొంతూరికి వెళ్లాలని ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తుంటారు. అయితే, రద్దీ కారణంగా స్వస్థలాలకు వెళ్లేందుకు ఎంతో ప్రయాసపడాల్సి వస్తుంది. రైళ్లు, బస్సుల్లో రిజర్వేషన్లు నెల రోజుల ముందే అయిపోతుంటాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ స్పెషల్ రైళ్లను ప్రకటించింది. ఈ స్పెషల్ రైళ్లు అక్టోబరు 2 నుంచి నడుస్తాయని వెల్లడించింది.

**ప్రత్యేక రైళ్ల వివరాలు...**

ట్రైన్ నెం.08579: విశాఖపట్నం-సికింద్రాబాద్ (అక్టోబరు 4 నుంచి నవంబరు 29 వరకు ప్రతి బుధవారం) రాత్రి 7 గంటలకు విశాఖలో బయల్దేరి తర్వాత రోజు ఉదయం 9 గంటలకు సికింద్రాబాద్ చేరిక.
ట్రైన్ నెం.08580: సికింద్రాబాద్-విశాఖపట్నం (అక్టోబరు 5 నుంచి నవంబరు 30 వరకు)
ట్రైన్ నెం.03225: దానాపూర్-సికింద్రాబాద్ (అక్టోబరు 5 నుంచి డిసెంబరు 7 వరకు)
ట్రైన్ నెం.03226: సికింద్రాబాద్-దానాపూర్ (అక్టోబరు 5 నుంచి డిసెంబరు 7 వరకు)
ట్రైన్ నెం.03253: పాట్నా-సికింద్రాబాద్ (అక్టోబరు 2 నుంచి డిసెంబరు 2 వరకు ప్రతి సోమ, మంగళవారాల్లో)
ట్రైన్ నెం.07255: సికింద్రాబాద్-పాట్నా (అక్టోబరు 6 నుంచి డిసెంబరు 8 వరకు ప్రతి శుక్రవారం)
హైదరాబాద్-పాట్నా స్పెషల్ ట్రైన్- అక్టోబరు 4 నుంచి డిసెంబరు 6 వరకు ప్రతి బుధవారం

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

- మొదటి పేజి తరువాయి
ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నూతన చట్టం ప్రకారం లోక్ సభతో పాటు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించవలసి ఉంటుంది.
నిన్న గురువారం రోజు ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ ఈ 128వ రాజ్యాంగ సవరణ బిల్లుపై సంతకం చేశారు. ఆ తర్వాత రాజ్యాంగంలోని 111వ ఆర్టికల్ ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. నేడు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయడంతో బిల్లు చట్టరూపం దాల్చింది. ఈ బిల్లుకు మజ్లిస్ పార్టీ మినహా అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి.

# త్వరలోనే కేసీఆర్ కొత్త పథకాలు ప్రకటిస్తారు

- మొదటి పేజి తరువాయి
వేలు పెట్టి చూస్తే కరెంట్ వస్తుందా లేదా తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఉచిత కరెంట్ అని ఉత్త కరెంట్ చేశారన్నారు. కాంగ్రెస్ నాయులు కరెంట్ గురించి మాట్లాడితే సూర్యుడి మీద ఉమ్మి వేసినట్లేనన్నారు. సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణ యుగమని..ఓట్ల కోసం ఆపద మొక్కులు కాంగ్రెస్ వి అంటూ విరుచుకుపడ్డారు.

# హైదరాబాద్ కు ఈసీ.. రెండు నెలల్లోనే ఎన్నికలకు చాన్స్

- మొదటి పేజి తరువాయి
ఎస్పీలు,సీపీలతో పాటుసీనియర్ అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున అధికారులు సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# 2024లో జమిలి ఎన్నికలు సాధ్యం కాదన్న లా కమిషన్!

- మొదటి పేజి తరువాయి
నిర్వహణపై 2022 డిసెంబర్ 22న లా కమిషన్ ఆరు ప్రశ్నలను జాతీయ రాజకీయ పార్టీలు, భారత ఎన్నికల కమిషన్, బ్యూరోక్రాట్లు, విద్యావేత్తలు, నిపుణుల ముందు ఉంచింది. దీనిపై ప్రస్తుతం కసరత్తు జరుపుతున్న లా కమిషన్, 2024 లోక్ సభ ఎన్నికలకు ముందు తమ నివేదకను పబ్లిష్ చేయనుందని, కేంద్ర న్యాయశాఖ మంత్రిత్వ శాఖకు సమర్పించనుందని వార్తలు వస్తున్నాయి. అంతకంటే ముందు 2018లోనూ 21న లా కమిషన్ ముసాయిదా నివేదికను కేంద్ర న్యాయశాఖ మంత్రిత్వ శాఖకు సమర్పించింది. లోక్ సభ, శాసన సభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాధనం ఆదా అవుతుందని, అడ్మినిస్ట్రేషన్ పైన, భద్రతాదళాల పైన భారం తగ్గుతుందని, ప్రభుత్వ పథకాలు మరింత కట్టుదిట్టంగా అమలు చేసేందుకు వీలవుతుందని పేర్కొంది.


# మేనకా గాంధీపై ఇస్కాన్ రూ.100 కోట్ల పరువు నష్టం దావా

- మొదటి పేజి తరువాయి
ఇస్కాన్ పై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఎలాంటి ఆధారాలు లేకుండా ఇంత పెద్ద సంస్థపై ఎలా ఆరోపణలు చేశారని ప్రశ్నించారు.
కబేళాలకు గోవుల్ని అమ్ముకుంటున్నారని, ఇది దేశంలో జరుగుతున్న అతిపెద్ద మోసమని మేనకా గాంధీ ఆరోపించారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందుత్నున్న ఇస్కాన్ తమ గోశాలల్లో ఉన్న గోవుల్ని అమ్ముకుంటున్నారని చెప్పిన వీడియో ఒకటి వైరల్‌గా మారింది. ఇటీవల ఏపీలోని అనంతపురంలో ఉన్న గోశాలను సందర్శించినట్లు ఆమె చెప్పారు. అక్కడ పాలిచ్చే ఆవు ఒక్కటి కూడా లేదని, దూడలు కూడా లేవని, మొత్తం డెయిరీలో ఒక్కటి కూడా పాలిచ్చే ఆవు లేదని, అంటే అక్కడ ఉన్న ఆవుల్ని అమ్ముకున్నారని తెలుస్తోందని ఆమె ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను ఇస్కాన్ ఖండించింది. ఆమె చేసిన ఆరోపణలు నిరాధారమని పేర్కొంది. గోవులు, ఆవుల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని ఇస్కాన్ జాతీయ ప్రతినిధి యుధిష్టర్ గోవింద దాస్ తెలిపారు. భారత్‌లోనే కాకుండా యావత్ ప్రపంచంలో తాము గోవుల్ని పోషిస్తున్నట్లు తెలిపింది. గోవులకు జీవితాలను ప్రసాదిస్తున్నామని, వాటిని కబేళాలకు అమ్మడంలేదని ఇస్కాన్ స్పష్టం చేసింది.

# ఇండియా కూటమి ధర్మానికి కట్టుబడి ఉన్నం

- మొదటి పేజి తరువాయి
అరవింద్ కేజ్రీవాల్.. I.N.D.I.A కూటమి నుంచి వైదొలగబోమని..కూటమి ధర్మాన్ని నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.
పంజాబ్ పోలీసులు కాంగ్రెస్ ఎమ్మెల్యేను అరెస్ట్ చేసిన వివరాలు తన దగ్గర లేవన్నారు కేజ్రీఆల్. అయితే డ్రగ్స్ ను అంతం చేయడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. డ్రగ్స్‌కి వ్యతిరేకంగా జరిగే ఈ యుద్ధంలో ఒక వ్యక్తి ఎంత పెద్దవాడైనా, చిన్నవాడైనా, అతన్ని విడిచిపెట్టబోరన్నారు.
నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డిపిఎస్) చట్టం కింద 2015లో నమోదైన పాత కేసుకు సంబంధించి పంజాబ్ పోలీసులు కాంగ్రెస్ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ సింగ్ ఖైరాను అరెస్టు చేశారు. కోర్టు అతడికి రెండు రోజుల కస్టడీ విధించింది. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రతీకారం తీర్చుకుందని ఆరోపిస్తూ ఖైరా అరెస్టుపై పంజాబ్ కాంగ్రెస్ భగవంత్ మాన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసింది.

# సామాజిక మార్పుకి నిదర్శనమే సాహిత్యంలో విభిన్న ధోరణులు.....




**హైదరాబాద్ యూనివర్సిటీ, సెప్టెంబర్ 29,(శుభ తెలంగాణ)**తెలుగు సాహిత్యంలో విభిన్న ప్రక్రియలు, విభిన్న ధోరణులు రావడమనేది సమాజంలో వస్తున్న మార్పులకు, ఒక ప్రజాస్వామిక ఆలోచనా ధోరణికి నిదర్శనమని, తెలుగు సాహితీవేత్తల ప్రతిభా పాటవాలకు పాఠకులు పట్టం కట్టడమేనని హెచ్.సి.యు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు జంగారెడ్డిగూడెంలోని ఛత్రపతి శివాజీ త్రిశత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు" అనే అంశంపై ఒకరోజు అంతర్జాతీయ సదస్సు లో అంతర్జాలం ద్వారా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ముఖ్యవక్తగా మాట్లాడారు. తెలుగు సాహిత్యం ఒకవైపు భారతీయ సమైక్యతను, సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిస్తూనే, తెలుగు వారి అస్తిత్వాన్ని నిలుపుకుంటూ సామాజిక మార్పుని ఆహ్వానిస్తూ వివిధ సాహిత్య ధోరణులు వచ్చాయని ఆయన సోదాహరణంగా వివరించారు. వ్యాసుని భారతాన్ని తెలుగులో కవిత్రయం, వాల్మీకి రామాయణాన్ని వివిధ కవులు తెలుగులోకి అనుసృజన చేయడంతో పాటు, భాగవతం, మహాకవి కాళిదాసు రచనలు, ప్రబంధాలు, కావ్యాలు, తర్వాత కథలు, నవలలు, నాటకాలు, వచన కవిత్వం, మినీ కవిత్వం వంటి అనేక ప్రక్రియలు, రూపాల్లో ఎంతో వైవిధ్యంతో కూడిన సాహిత్యం వచ్చిందన్నారు. ఆధునిక వచన కవిత్వంలో వచ్చిన రూపపరమైన మార్పుల్లో మినీకవిత్వం, హైకూలు, నానీలు, నానోలు, ముక్తకాలు, టుమ్రీలు, మొగ్గలు, రవ్వలు, రెక్కలు మొదలైన ప్రయోగాలు కనిపిస్తున్నాయనీ వాటిని సాహిత్యంలో నూతనత్వానికీ, మార్పుకీ, నూతన అభిరుచులకు ప్రాతినిథ్యాలుగా తీసుకోవాలని ఆచార్య దార్ల వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కమీషన్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమీషనర్ పోలాభాస్కర్ ఈ సదస్సులో సమర్పించబోయే ప్రసంగాలు, పరిశోధన వ్యాసాల సంచికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవఅతిథిగా జాయింట్ సెక్రటరీ డా.ఆర్.డేవిడ్ కుమారస్వామి, రీజనల్ జాయింట్ డైరెక్టర్ డా.చప్పిడి కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ప్రసాద్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు,ఐక్యుఏసి కోర్డినేటర్ డా.ఎం.మధు, సదస్సు నిర్వాహకులు, తెలుగుశాఖ అధ్యక్షులు డా.జి.వెంకట్ లాల్, సహ నిర్వాహకులు పి.నాగేశ్వరరావు, ప్రధాన వక్తలుగా వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు చెందిన నారాయణ స్వామి యోగి (న్యూజెర్సీ), డా.తొట్టెంపూడి శ్రీగణేశ్ (జర్మనీ), ఆచార్య కొప్పుల ఈశ్వర్ బాబు (ఇథియోపియా), ఆచార్య విస్తాలి శంకరరావు (చెన్నై), ఆచార్య గోనానాయక్, ఆచార్య చింతకింద కాశీం (హైదరాబాద్), ఆచార్య ఎ.జ్యోతి(వరంగల్), ఆచార్య ఎన్.కృష్ణారావు (గుంటూరు), డా.కెవిఎన్ డి ప్రసాద్, డా.టి. సత్యనారాయణ (రాజమహేంద్రవరం), ఆచార్య జొన్నలగడ్డ వెంకటరమణ (మదురై), డా. బూసి వెంకటస్వామి (విశాఖపట్టణం) తదితరులు పాల్గొని తెలుగు సాహిత్యంలోని విభిన్నధోరణుల గురించి ప్రసంగించారు.

## చౌటుప్పల్ 7వ వార్డులో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల పట్టణ కేంద్రంలోని ఎం ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ పక్కన 7వ వార్డులో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొని తన వంతుగా సేవా చేయాలి అనే దృక్పథంతో చెత్తను తరలించడం జరిగినదని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, ఎల్ఐసి అధికారులు జి. వెంకటేష్, సీనియర్ బ్యాంక్ మేనేజర్ లు దీక్షితులు , కల్యాణ చక్రవర్తి, అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్ నరసింహ, ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ, ఎల్ఐసి ఎంప్లాయిస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రేణు కుమార్, వార్డు ఆఫీసర్ శ్రీలత,బొంగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి సందర్భంగా వేలం పాటలో లడ్డు దక్కించుకున్న ముస్లిం సోదరుడు..



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియకవర్గం పరిధిలోని గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప 39వ బ్లాక్ నందు గంగా సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లడ్డు వేలం పాటలో రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన మహమ్మద్ రంజాన్ అనే వ్యక్తి గణేశుని లడ్డూని సొంతం చేసుకొని మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాడు. ఈ సందర్భంగా గణేష్ నిర్వహణ అధ్యక్షుడు గంగా సంతోష్ మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప కాలనీలో కాలనీవాసులు అందరము ఏ పండుగలు అయినా కుల మతాలకు అతీతంగా జరుపుకుంటామని తెలిపారు. ఈసారి వేలంలో ముస్లిం సోదరుడు లడ్డును కొనుగోలు చేయడంతో సంతోషం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పిల్లలు పెద్దలు అందరూ కలిసి పాల్గొన్నారు.

## గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచుదాం



**కంగ్టి,శుభ తెలంగాణ :**గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచు దామని సర్పంచ్ గడ్డపు మనోహర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన తడ్కల్ లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం పై శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ గడ్డపు మనోహర్ మాట్లాడుతూ ఎక్కడ చెత్త అక్కడ వేయవద్దని సూచించారు. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి అంతా కంకణం కట్టుకోవాలన్నారు. హైస్కూల్ ప్రాంతంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెళ్లి రా గణపయ్య మళ్ళీ రావయ్య



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లో ని పులిగిల్ల గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున గణపతి నవ నిమజ్జోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో అత్యధిక మంది వేలం పాటలో వడ్డకొండ నరేష్ 30000 రూపాయలకు లడ్డూను దక్కించుకోవడం జరిగింది. అత్యంత మహిమ కలిగిన రజక సంఘం గణనాధుని లడ్డూను దక్కించుకోవడం తమకెంతో ఆనందకరమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం కార్యకర్తలు వడ్డేమాన్ కృష్ణ, వడ్డేమాన్ మహేందర్, అనపర్తి శ్రీనివాస్, వడ్డేమాన్ శ్రీనివాస్, రవి, మధుసూదన్, సురేష్, కృష్ణా, మహేందర్, దేవేందర్ నాగేందర్ అశోక్ నాగరాజు , కృష్ణ, మధు కుమార్, నరసింహ,మహేందర్, నరసింహ, మహేందర్ లక్ష్మణ్, దేవేందర్, సుందరయ్య, నరేష్ అశోక్, వడ్లకొండ నరేష్ ,నాగరాజు మహేష్ శివకుమార్ వడ్డేమాన్ అశోక్ ,గణేష్, మహేందర్ కరుణాకర్, సాయికుమార్ కమలాకర్,

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొబ్బ సోమిరెడ్డి నియామకం



**నర్సింహులపేట శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నర్సింహులపేట మండలం పెద్దనాగారం స్టేజ్ గ్రామానికి చెందిన బొబ్బ సోమిరెడ్డి శుక్రవారం నియామకమయ్యారు. ఆయనకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఆయన ప్రస్తుతం పెద్దనాగారం స్టేజ్ గ్రామ సర్పంచిగా కొనసాగుతున్నారు.

● కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి ● బొబ్బ సోమిరెడ్డి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, డోర్నకల్ లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మరియు జిల్లా కార్యదర్శిగా మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన యిర్రి లింగారెడ్డి నియామకమయ్యారు. మా ఎన్నికకు సహకరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఇతర అనుబంధ సంఘాల నాయకులకు, ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## రైతులు సకాలంలో రుణాలు చెల్లించి కొత్త రుణాలు పొందాలి

**రుణమాఫీ అయిన 37 మంది రైతులకు కొత్త రుణాలు మంజూరు**

**ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంగళపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట రుణాలు పొందిన సభ్యులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి అసలు వడ్డీ చెల్లించాలని చెల్లించిన వారికి మళ్ళీ అప్పు ఇస్తామని సంఘంలో లాకర్ సదుపాయం కూడా ఉందని అన్నారు. రుణమాఫీ అయిన 37 మంది రైతులకు కొత్త రుణాలు మంజూరు చేశారు.



అనంతరం రైతులకు రుణమాఫీ చెక్కులను ఎమ్మెల్యే అన్య చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు మంచిరెడ్డి మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి, కార్యదర్శి మాధవి, డైరెక్టర్లు యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జితేందర్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు...




**హైదరాబాద్, సెప్టెంబర్ 29, (శుభ తెలంగాణ)** తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్కాజిగిరి డిసిపి ఐపీఎస్ గిరిధర్. ఈ సందర్భంగా ఐపీఎస్ గిరిధర్ మాట్లాడుతూ తనుగుల జితేందర్ రావు రానున్న రోజులలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. జర్నలిజంలో ఆయనకున్న పటు త్వాన్ని పదిమందికి పంచేలా సహృదయంతో ముందుకు వెళు తున్న జితేందర్ రావుకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. అలాగే ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల సహాయం కోసం పెద్ద ఎత్తున కార్పస్ ఫండ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం ఆయన ఉదార స్వభావానికి అద్దం పడుతుందని గిరిధర్ చెప్పారు. జర్నలిస్టులకు తన వంతు సహకారంగా కార్పస్ పండ్ ను ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని కొనియాడారు.

## నిరంతరం పోరాట స్ఫూర్తి భగత్ సింగ్ పోరాటం

**వేముల నాగరాజు ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు**




**శుభ తెలంగాణ :**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది ఈ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి ఈరోజు శుక్రవారం రోజు స్థానిక జూనియర్ కళాశాలలో సెమినార్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ భారత విద్యార్థులుగా భగత్ సింగ్ వారసులుగా చదువుల్లో ముందుంటు చదువుల సమస్యల పై పోరాడేందుకు సిద్ధం కావాలన్నారు,మరియు దేశ వ్యాప్తంగా భగత్ సింగ్ లాంటి గొప్ప సమరయోధులవి జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల్లో తొలగించే కుట్ర కేంద్రప్రభుత్వం చేస్తావుంది ఈ కుట్ర వెంటనే మానుకోవాలన్నారు అదేవిధంగా పెండింగులో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు ఈకార్యక్రమంలో కళాశాల కన్వీనర్ కావ్య,నాయకులు వేముల శివమణి,మైసోళ్ల నరేందర్,శివ,తదితర విద్యార్థులు పాల్గొన్నారు

## అంగన్వాడీ టీచర్ల,ఆయాల భిక్షాటన



**శుభ తెలంగాణ :**మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ప్రజా పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు,ఆయాలు భిక్షాటన చేస్తూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డిని కలిశారు. వారికి తగినంత సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు, ఆయాలను రోడ్డుపైకి తీసుకొచ్చి భిక్షాటన చేసే పరిస్థితి తీసుకొచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని, అంగన్వాడీలే కాకుండా ప్రతి ఒక్కరి పరిస్థితి ఇలాగే ఉందని గతంలో ప్రభుత్వాన్ని పడగొట్టిన శక్తి ఉద్యోగులకు ఉందని,వచ్చే ఎన్నికల్లో చైతన్యవంతులై ఈ రసాకర్ పరిపాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ జంగమ్మ, ఎంపీటీసీలు రామారావు, గట్ట గళ్ళ రవి, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.


# ప్రతి ఒక్కరుదైవ మార్గంలో నడవాలి

**పౌర దేవి పీఠాధిపతి బాబు సింగ్ మహారాజ్**



**కంగ్టి, శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని ముకుంద నాయక్ తాండ లో శుక్రవారం నాడు బంజారా కాశీ పౌరదేవి పిటాది పతి బాబు సింగ్ మహారాజ్ అయన చేతుల మీద భక్తులకు దుర్గ భవాని దీక్ష నిచ్చారు. ఈ సందర్భంగా మహారాజ్ మాట్లాడుతూ. దీక్ష చేపట్టుతునాటువంటి మహారాజ్లు
నీతి, నిజాయితీ తో నడవడం
అబద్ధం, మోసం ను చెయ్యొద్దు
గతం లో శేవాలాల్ మహారాజ్ చెప్పనటు వంటి మాటలను దృష్టిలో పెట్టుకొని నడవాలని
మనమందరం వెనుక బడిన వాళ్ళమనిసమాజం గురించి కచ్చితంగా పాటు పడాలని
ప్రతి ఒక్కరు, చదవు చదవాలని
ఆయా రాష్టాలలో ఆయా విదంగా కేటగిరి ను నియమించారు.
ఉమ్మడి రాష్టం లొ రాంరావ్ మహారాజ్ చాలా సార్లు పోరాటం చేసారని అప్పటి ప్రధాని, ముఖ్యమంత్రిల ను చాలా సార్లు కలిసారని వెనుక బడిన వర్గాలకు ప్రత్యేకంగా చెప్పడం జరగింది.ప్రతి ఒక్కరు దైవ మార్గం లొ నడవాలని భగవంతుడు అడగంగా దొరకడు, అన్నారు.మార్కెట్ లొ దొరికే వస్తువు కాదని నీతి నిజాయితీ తో ఉంటే తప్పకుండ దొరుకుతాడని సూచనలు చేశారు.ఎన్నో తపస్సు చేసి స్వామి ని దర్శించమనిపెద్ద, పెద్దలు చాలా మంది పోయారు, కానీ తన ధర్మాన్ని వదలద్దు, ప్రతి ఒక్కరు దైవ చెంతనం చేయాలనీ సూచనలు చేశారు. గతంలో సేవాలాల్ మహారాజ్ చెప్పినటు వంటి విషయాలుకొడుకు కు తల్లి బరువు అవ్వడం, అన్న దములు ఒక్కటి గా ఉండక పోవడందుర్గ భవాని దీక్ష ధరించి నా వారు ప్రతి ఒక్కరు, నీతి నిజాయితీ, మద్య పానం, దుమాపానం, గుట్కా, ను దూరంగా ఉండాలని తెలిపారు.
ప్రతి మనసి తప్పకుండ, పాలు, పెరుగు, తప్పకుండ తినాలని ఆరోగ్యం నిలకడ ఉంటుంది.తల్లి దండ్రులు సేవ చేయడం తప్పని సరి అని చెప్పడం ఆయన అన్నారు.
మద్య పానం వలన సంసారం రోడ్డు మీద పడుతుంది అని వివరించ్చారు.గ్రామం లొ దుర్గ భవాని, సేవాలాల్, రాంరావ్ మహారాజ్ గుడి నిర్మంచాలని సూచించారు.పౌర దేవి పిటాది పతి బాబు సింగ్ మహారాజ్ తెలిపారు.దీక్ష ధరించినా వారికీ నారాయణ ఖేడ్ వాసి విష్ణు రెడ్డి బట్టలు గత4సంవత్సరం నుండి పంపిణి చేస్తున్నారని తెలిపారు.దీక్ష దారులు,నారాయణఖేడ్నియోజకవర్గంనుండి,ర్యాలమడుగు, ఖరస్గుత్తి, భోజ్యా తాండ, జిర్గి తాండ, మెట్టు తాండ, చందర్ తాండ, మండలం లోని ఆయా తాండల నుండి వచ్చి దీక్ష ను స్వికరించారు .దీక్ష దారులకు అన్న దాన స్వికరించినారు.

## దళిత బంధు అమలుపై పులిగిల్ల గ్రామంలో నిరసన సెగ



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దళిత బంధు పథకాల అమలులో అవినీతి జరుగుతుందని, గ్రామ సభలో తీర్మానించిన వ్యక్తులకు మాత్రమే, అర్హులైన వారికి మాత్రమే దళిత బంధు పథకం అమలు చేయాలని గ్రామ సర్పంచ్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు వాకిటి వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని మహిళలు పేదవారిని గుర్తించి వారికి మాత్రమే అందజేయాలని కేవలం అధికార పార్టీకి చెందిన వ్యక్తులకు మాత్రమే పథకాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఇది సరైన నిర్ణయం కాదని అర్హులైన వారికి మాత్రమే ఈ పథకం వర్తింపజేయాలని లేనిచో గ్రామపంచాయతీ ఎదుట భారీ ఆందోళన చేపడుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పులిగిల్ల గ్రామ శాఖ అధ్యక్షుడు బుగ్గ చంద్రమౌళి, మండల నాయకులు వాకిటి వెంకట్ రెడ్డి , రామా అభివృద్ధి కమిటీ సభ్యులు వడ్డమాను వెంకటయ్య, సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి,గ్రామ మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


## గోలిగూడెం ను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటుకు అఖిలపక్ష నాయకుల ఆమోదం



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామం మదిర గోలిగూడెంను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయుటకు పులిగిల్ల గ్రామ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆమోదం తెలపడం జరిగింది. శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన గ్రామసభలో గ్రామ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ వివిధ పార్టీల అధ్యక్షుల అందరి సమక్షంలో జరిగిన సమావేశంలో గోలిగూడెంను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయుటకు ప్రతి ఒక్కరి సంతకాల సేకరణ చేసి ఏర్పాటు కోసం ప్రతి ఒక్కరూ తీర్మానం చేయడం జరిగింది. గ్రామపంచాయతీ ఏర్పాటు చేయుటకు తగినంత ఓటర్ శాతం కూడా ఉండడంతో గోలిగూడెం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున గ్రామసభకు హాజరవ్వడం జరిగింది. పులిగిల్ల గ్రామ ప్రజలు అందరూ ఆమోదం తెలపడంతో వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ బండారు ఎల్లయ్య, గ్రామ సెక్రెటరీ బూడిద పావని,ఉపసర్పంచ్ ఫైళ్ళ రవీందర్ రెడ్డి, వార్డు మెంబర్లు గ్రామ పార్టీల అఖిలపక్ష నాయకులు, గ్రామ యువత, తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్టంలో అవినీతి పాలనను అంతమోదించాలి..

- బీఆర్ఎస్పై ప్రజా తిరుగుబాటు తప్పదు:
- కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి
- బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు..





**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్టంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని, బీఆర్ఎస్పై ప్రజా తిరుగుబాటు తప్పదని టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం క్యాంప్ ఆఫీస్ తొర్రూర్ లో టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన హయత్‌నగర్ సహకార సంఘం సొసైటీ బ్యాంకు డైరెక్టర్ ముత్యాల రాజశేఖర్ రావు, పగడాల నగేష్, భానుచందర్‌లతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేరిన నాయకులను, కార్యకర్తలను మల్‌రెడ్డి రంగారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. రాష్టంలో అవినీతి పాలనను అంతమోదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇబ్రాహీంపట్నం నియోజవకవర్గంలో అవినీతి, భూకబ్జాదారుడైన ఎమ్మెల్యే కిషన్ రెడ్డికి ఓటమి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం జెడ్పీటీసీ భూపతిగళ్ళ మహిపాల్, అబ్దుల్లాపూర్మెట్ జెడ్పీటీసీ బింగి దాస్ గౌడ్, ఇబ్రాహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి చందు, అధ్యక్ష కార్యద్ములు ఆకుల నందు, దొంతరమోని రాజు, సొప్పరి రవి కుమార్ (టోనీ), ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు బాలరాజు గౌడ్, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్ యాదవ్, సొసైటీ బ్యాంక్ డైరెక్టర్లు దోమలపల్లి అంజయ్య, జగన్ మోహన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నక్క రాజు గౌడ్, ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాంకాల కర్ణాకర్, చింతపట్ల కిరణ్, ముత్యాల సంతోష్, ముత్యాల బాను, నల్లబోలు మాలిక్ రెడ్డి, పెంటయ్య గౌడ్, బల్లేపు సతీష్, ఉప్పు అరవింద్, ఉప్పు రాజేష్, మొహ్మద్ ఇమ్రాన్, కొంకానీ విజయ్ కుమార్ భాను, సాయి, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ, శాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్...





**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధికి చెందిన 21 మంది లబ్ధిదారులకు రూ. 21,02,436 విలువ చేసే కళ్యాణ లక్ష్మీ, శాదీ ముబారక్ చెక్కులను కొంపల్లి లోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కేపి వివేకానంద్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం.. పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లికి ఆర్థికంగా ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ అధికారులు, కొంపల్లి మున్సిపల్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ రవి యాదవ్, వసంత, సీనియర్ లీడర్స్ జండా కుమార్ గౌడ్, బొల్లం వేణు యాదవ్, నరహరి, మహిళా ప్రెసిడెంట్ సంగీత రెడ్డి, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ పోటీలో కృష్ణవేణి విద్యార్థుల విజయకేతనం

జిల్లా స్థాయి పోటీలో ద్వితీయ స్థానం కైవసం




**చౌటుప్పల్ శుభ తెలంగాణ :**
చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు 67వ జిల్లా స్థాయి పాఠశాలల క్రీడోత్సవంలో పాల్గొని హ్యాండ్ బాల్ గేమ్ లో జిల్లా ద్వితీయ బహుమతిని గెలుపొందారు. దీనిలో భాగంగానే అండర్ 14 విభాగం హ్యాండ్ బాల్ పోటీలకు ఎన్ సాయి చరణ్ రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి నల్గొండ జిల్లా పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల డైరెక్టర్ గుత్తా కవిత గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ లింగస్వామి ,కె నరేష్ లను పాఠశాల డైరెక్టర్ గుత్తా గోపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వి రమేష్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం..

- ప్రతిరోజు వ్యాయామం చేయండి.. ఆరోగ్యాన్ని కాపాడుకోండి..
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి..




**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా అవేర్ గ్లెనీగల్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డే సందర్భంగా నిర్వహించిన 5కె వాక్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిరోజు వ్యాయాయం చేయండి, గుండెను కాపాడుకోండి అని తెలిపారు. ఇటీవల కాలంలో చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి గుండెపోటు రావడం జరుగుతుంది. రక్తపోటు, షూగర్, కొలెస్ట్రాలు సాధారణ మోతాదులో ఉండేలా చూసుకోవాల అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కరుణాకర్ రెడ్డి, రాజీవ్ గర్గ్, ముఖేష్ రావు, శ్రీనివాస్ రెడ్డి, మల్లింద్ర స్వామి, సుదర్శన్ రావు, సంజీవరావు, సుశాంత్, నర్సింగ్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో పోషకాహార మాసోత్సవాలు

- పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం
- ఐసిడిసి సూపర్వైజర్ టీ శోభారాణి

**చౌటుప్పల్ శుభ తెలంగాణ :**చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని 4,5,6 అంగన్వాడి కేంద్రాలలో పోషకాహార మాసోత్సవాలను అంగన్వాడి ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిసి సూపర్వైజర్ శోభారాణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లను ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. ఆకుకూరలు, పండ్లలో ప్రోటీన్స్, విటమిన్స్ బాగా లభిస్తాయని అలాగే జొన్నలు, సజ్జలు, పెసర, శనిగలు వంటి మొలకెత్తిన చిరుధాన్యాల వంటి ఆహారాన్ని తీసుకోవడం మంచిదని తెలియజేశారు. వీటివల్ల మానసిక ఎదుగుదల, వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు . పోషణ మాసోత్సవాల్లో భాగంగా గర్భిణీలు బాలింతలు పిల్లలు ఎలాంటి ఆహారం తీసుకోవాలో అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ వహించాలన్నారు. పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వారికి తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమాలను నిర్వహించారు. ఆరు నెలల పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసాన్ని తన చేతుల మీదుగా జరిపించారు. 5వ అంగన్వాడి కేంద్రంలోని చిన్నారి పుట్టినరోజు సందర్భంగా ఎండి ఫర్హాన్ పలుకలు, పెన్సిల్లు, ఆట వస్తువులను సాటి విద్యార్థులకు కానుకగా అందించారు .ఈ కార్యక్రమంలో ఐసిడిసి సూపర్వైజర్ టి శోభారాణి, ఉపాధ్యాయులు ఎండి ఫర్హాన్ ,రూహీన్, కే ఐలమ్మ ఎస్.విజయలక్ష్మి విద్యార్థులు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## జగద్గిరిగుట్ట ఆర్జీకే లో కొలువుదీరిన గణనాథునికి ఘనమైన పూజలు....






**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 35,36,37,38 బ్లాక్ ల భక్తులు గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అక్కడి వీధిలో వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి,గత తొమ్మిది రోజులుగా గణనాథునికి భక్తిశ్రద్ధలతో,నియమ నిష్ఠలతో ఘనమైన పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటున్నామనీ, రాజీవ్ గృహకల్ప కాలనీ ప్రజలపై ఆ విఘ్నేశ్వరుని చల్లని చూపు, ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు చెల్ల. కీర్తన్, తగరం మహేష్, కోటి రేవంత్, పోతం రామన్, బాన్స్ వాడ విశ్వ తేజ్ ముదిరాజ్,ధివ్య తేజ్ ముదిరాజ్,మేకపోతుల రోహిత్,మోక్షిత్,కాలనీ సంక్షేమ సంఘంసభ్యులు,భక్తులు,మరియు కాలనీ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ నాటకాల్లో సొంతపార్టీ నేతలు కూడా సమిధలే: ప్రత్తిపాటి



వైఫల్యాల్ని ఎమ్మెల్యేల మీద నెట్టి బలి పశువుల్ని చేసే కుట్ర: ప్రత్తిపాటి
చిలకలూరిపేటలో 17వ రోజు కొనసాగిన తెదేపా నిరాహార దీక్షలు
చేతికి సంకెళ్లతో ప్రత్తిపాటి, తెదేపా నాయకుల వినూత్న నిరసన
జగన్ నాటకాల్లో సొంతపార్టీ నేతలు కూడా సమిధలే: ప్రత్తిపాటి
వైఫల్యాల్ని ఎమ్మెల్యేల మీద నెట్టి బలి పశువుల్ని చేసే కుట్ర: ప్రత్తిపాటి
చిలకలూరిపేటలో 17వ రోజు కొనసాగిన తెదేపా నిరాహార దీక్షలు
చేతికి సంకెళ్లతో ప్రత్తిపాటి, తెదేపా నాయకుల వినూత్న నిరసన

**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**సీఎం జగన్ కుట్రల్లో చివరకు తన సొంతపార్టీ ప్రజాప్రతినిధులను కూడా వదిలిపెట్టడం లేదని, జగన్ నాటకాల్లో సొంతపార్టీ నేతలు కూడా సమిధలేనని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. కొన్ని రోజులుగా కొందరు ఎమ్మెల్యేలకు టిక్కెట్లు దక్కకపోవచ్చు అన్న ప్రకటనలు, లీకులు కూడా అందులో భాగమే కావొచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. నాలుగున్నరేళ్లుగా హింసించే రాజు 23వ పులకేశిని మించినరీతిలో రాష్ట్ర ప్రజల్ని వేధించుకుతింటున్న జగన్ ఇప్పుడు ఆ నిర్వాకాలకు సొంత పార్టీ ఎమ్మెల్యేలనే బూచిగా చూపి తప్పించుకోవాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ముందే నిర్ణయించుకున్న ఈ పథకంలో సర్వేలు, ప్రజాభిప్రాయ సేకరణ మేరకే అన్నది పై పైకి చెబుతున్నదే తప్ప అసలు విషయంలో ఏమిటో వారి పార్టీలో సీనియర్లకు కూడా తెలుసన్నారు. చిలకలూరిపేటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 17వ రోజు కొనసాగాయి. చేతికి సంకెళ్లతో మాజీమంత్రి ప్రత్తిపాటి, తెదేపా నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. ఇంకెన్నాళ్లు.. అక్రమ సంకెళ్లు? అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. చంద్రబాబుకు మంచి జరగాలని కోరుతూ పసుమర్రుకు చెందిన మహిళలు గీతా పారాయణం చేశారు. తెదేపా దీక్షలకు మాజీ ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ, గుంటూరు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఏదొక విధంగా వాస్తవాలకు మసిపూసి మారేడుకాయ చేసి చంద్రబాబు, లోకేశ్, నారాయణపై బురద జల్లాలనే కుట్ర కనిపిస్తోందన్నారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని.. సీ ఓటర్ సర్వే వచ్చిన తర్వాత ఆయన నిద్రల్లేని రాత్రులు గడుపుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలను, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయాలనే దురాలోచన స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి రిమాండ్‌కు పంపించారని.. ఇప్పటికీ ఆధారాలు చూపించలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును జైలులో బంధించి ఎన్నికలు చేయాలని చూస్తున్నారని.. ఇది పిరికితనంతో చేతకానివారు చేసే పనులని మండిపడ్డారు. ప్రజల్లో ఎగసిపడుతున్న ఆగ్రహ జ్వాలలను పోలీసుల ద్వారా అణచివేయాలని చూస్తున్నారని ఆక్షేపించారు. అమాయకులపై కూడా బైండోవర్, 307 కేసులు పెట్టి వేధిస్తున్నారని విమర్శించారు. లోకేశ్ అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా ఎదిగారని.. దాన్ని తట్టుకోలేకే లేని రింగ్ రోడ్ అంశంలో అక్రమ కేసు పెట్టారని ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని చంద్రబాబు విడుదలకు ఏమేమి చర్యలు తీసుకోవాలో ఆ విధంగా జగన్ ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేయాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.

ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా అరెస్టు చేయడం నియంతలకే సాధ్యం: రామకృష్ణ

జీపీఎస్ బిల్లుతో ఉద్యోగులకు తీవ్ర అన్యాయం: ఎ.ఎస్.రామకృష్ణ

చేసిన పాపాలకు జగన్ అనుభవించక తప్పదు: ఎ.ఎస్.రామకృష్ణ

తెదేపా దీక్షలకు సంఘీభావం తెలిపి మాజీ ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ మాట్లాడారు. అందరికీ దిగ్భ్రాంతి కలిగించే విధంగా చంద్రబాబును అరెస్టు చేశారని మండిపడ్డారు. సామాన్యుల నుంచి మేధావుల వరకు అరెస్టును ఖండించారన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, ఎఫ్ఐఆర్‌లో పేరు కూడా లేకుండా అరెస్టు చేయడం నియంతలకే సాధ్యమవుతుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని.. అక్రమ అరెస్టును ఖండిస్తూ ఎక్కడచూసినా నిరసనలు, దీక్షలు సాగుతున్నాయని తెలిపారు. జీపీఎస్ బిల్లుతో ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని, ఇది ఉద్యోగ విరమణ తర్వాత ఖాళీ చేతులతో ఇంటికి పంపే బిల్లు అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ తీసుకొస్తానని చెప్పి జగన్ మాట తప్పారని, మడప తిప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీపీఎస్ పేరుతో ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. దేశంలో ఎక్కడాలేని జీపీఎస్ విధానాన్ని తీసుకురావడం అన్యాయమని అన్నారు. దాదాపు 8 రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ అమలు చేస్తున్నాయని.. జగన్ ఎందుకు అమలు చేయట్లేదని ప్రశ్నించారు. ఆ రాష్ట్రాల్లో ఓపీఎస్‌ను పునరుద్ధరించినట్లు ఏపీలోనూ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ రాష్ట్రాల్లో ఏ విధంగా అమలు చేశారో అధికారులను పంపి ఎందుకు అధ్యయనం చేయలేదని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం జీపీఎస్.. సీపీఎస్ కంటే ఘోరంగా ఉందన్నారు. జీపీఎస్ పేరుతో ఉద్యోగులను మభ్యపెట్టాలని చూడటం సమర్థనీయం కాదన్నారు. 33 ఏళ్ల సర్వీస్ తర్వాత ఉద్యోగ విరమణ చేశాక ఏ పనిచేయడానికి వీల్లేకుండా ఇంట్లో కూర్చొవాలని అంటున్నారని మండిపడ్డారు. ఏ పని చేయొద్దని చెప్పడానికి మీరెవరని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీపీఎస్ తీసుకొచ్చి ఉద్యోగులపై పెద్ద బండరాయి పెట్టబోతున్నారని ధ్వజమెత్తారు. ఓపీఎస్‌ను అమలు చేసేలా ఉద్యోగం సంఘాలు పెద్దఎత్తున ఉద్యమించాలని.. వారికి తెదేపా అండగా ఉంటుందన్నారు. 2024లో జగన్ ఆటలు సాగవని.. 160 సీట్లతో తెలుగుదేశం పార్టీ బ్రహ్మాండమైన విజయం సాధించబోతుందని స్పష్టం చేశారు. చేసిన పాపాలకు జగన్ అనుభవించక తప్పదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జువ్వాజి మదన్ మోహన్ గారు మరియు పసుమర్రు గ్రామ నాయకులు, కార్యకర్తలు పలువురు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్ కుట్రల్లో చివరకు తన సొంతపార్టీ ప్రజాప్రతినిధులను కూడా వదిలిపెట్టడం లేదని, జగన్ నాటకాల్లో సొంతపార్టీ నేతలు కూడా సమిధలేనని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. కొన్ని రోజులుగా కొందరు ఎమ్మెల్యేలకు టిక్కెట్లు దక్కకపోవచ్చు అన్న ప్రకటనలు, లీకులు కూడా అందులో భాగమే కావొచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. నాలుగున్నరేళ్లుగా హింసించే రాజు 23వ పులకేశిని మించినరీతిలో రాష్ట్ర ప్రజల్ని వేధించుకుతింటున్న జగన్ ఇప్పుడు ఆ నిర్వాకాలకు సొంత పార్టీ ఎమ్మెల్యేలనే బూచిగా చూపి తప్పించుకోవాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ముందే నిర్ణయించుకున్న ఈ పథకంలో సర్వేలు, ప్రజాభిప్రాయ సేకరణ మేరకే అన్నది పై పైకి చెబుతున్నదే తప్ప అసలు విషయంలో ఏమిటో వారి పార్టీలో సీనియర్లకు కూడా తెలుసన్నారు. చిలకలూరిపేటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 17వ రోజు కొనసాగాయి. చేతికి సంకెళ్లతో మాజీమంత్రి ప్రత్తిపాటి, తెదేపా నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. ఇంకెన్నాళ్లు.. అక్రమ సంకెళ్లు? అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. చంద్రబాబుకు మంచి జరగాలని కోరుతూ పసుమర్రుకు చెందిన మహిళలు గీతా పారాయణం చేశారు. తెదేపా దీక్షలకు మాజీ ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ, గుంటూరు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఏదొక విధంగా వాస్తవాలకు మసిపూసి మారేడుకాయ చేసి చంద్రబాబు, లోకేశ్, నారాయణపై బురద జల్లాలనే కుట్ర కనిపిస్తోందన్నారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని.. సీ ఓటర్ సర్వే వచ్చిన తర్వాత ఆయన నిద్రల్లేని రాత్రులు గడుపుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలను, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయాలనే దురాలోచన స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి రిమాండ్‌కు పంపించారని.. ఇప్పటికీ ఆధారాలు చూపించలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును జైలులో బంధించి ఎన్నికలు చేయాలని చూస్తున్నారని.. ఇది పిరికితనంతో చేతకానివారు చేసే పనులని మండిపడ్డారు. ప్రజల్లో ఎగసిపడుతున్న ఆగ్రహ జ్వాలలను పోలీసుల ద్వారా అణచివేయాలని చూస్తున్నారని ఆక్షేపించారు. అమాయకులపై కూడా బైండోవర్, 307 కేసులు పెట్టి వేధిస్తున్నారని విమర్శించారు. లోకేశ్ అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా ఎదిగారని.. దాన్ని తట్టుకోలేకే లేని రింగ్ రోడ్ అంశంలో అక్రమ కేసు పెట్టారని ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని చంద్రబాబు విడుదలకు ఏమేమి చర్యలు తీసుకోవాలో ఆ విధంగా జగన్ ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేయాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.
ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా అరెస్టు చేయడం నియంతలకే సాధ్యం: రామకృష్ణ
జీపీఎస్ బిల్లుతో ఉద్యోగులకు తీవ్ర అన్యాయం: ఎ.ఎస్.రామకృష్ణ
చేసిన పాపాలకు జగన్ అనుభవించక తప్పదు: ఎ.ఎస్.రామకృష్ణ
తెదేపా దీక్షలకు సంఘీభావం తెలిపి మాజీ ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ మాట్లాడారు. అందరికీ దిగ్భ్రాంతి కలిగించే విధంగా చంద్రబాబును అరెస్టు చేశారని మండిపడ్డారు. సామాన్యుల నుంచి మేధావుల వరకు అరెస్టును ఖండించారన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, ఎఫ్ఐఆర్‌లో పేరు కూడా లేకుండా అరెస్టు చేయడం నియంతలకే సాధ్యమవుతుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని.. అక్రమ అరెస్టును ఖండిస్తూ ఎక్కడచూసినా నిరసనలు, దీక్షలు సాగుతున్నాయని తెలిపారు. జీపీఎస్ బిల్లుతో ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని, ఇది ఉద్యోగ విరమణ తర్వాత ఖాళీ చేతులతో ఇంటికి పంపే బిల్లు అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ తీసుకొస్తానని చెప్పి జగన్ మాట తప్పారని, మడప తిప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీపీఎస్ పేరుతో ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. దేశంలో ఎక్కడాలేని జీపీఎస్ విధానాన్ని తీసుకురావడం అన్యాయమని అన్నారు. దాదాపు 8 రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ అమలు చేస్తున్నాయని.. జగన్ ఎందుకు అమలు చేయట్లేదని ప్రశ్నించారు. ఆ రాష్ట్రాల్లో ఓపీఎస్‌ను పునరుద్ధరించినట్లు ఏపీలోనూ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ రాష్ట్రాల్లో ఏ విధంగా అమలు చేశారో అధికారులను పంపి ఎందుకు అధ్యయనం చేయలేదని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం జీపీఎస్.. సీపీఎస్ కంటే ఘోరంగా ఉందన్నారు. జీపీఎస్ పేరుతో ఉద్యోగులను మభ్యపెట్టాలని చూడటం సమర్థనీయం కాదన్నారు. 33 ఏళ్ల సర్వీస్ తర్వాత ఉద్యోగ విరమణ చేశాక ఏ పనిచేయడానికి వీల్లేకుండా ఇంట్లో కూర్చొవాలని అంటున్నారని మండిపడ్డారు. ఏ పని చేయొద్దని చెప్పడానికి మీరెవరని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీపీఎస్ తీసుకొచ్చి ఉద్యోగులపై పెద్ద బండరాయి పెట్టబోతున్నారని ధ్వజమెత్తారు. ఓపీఎస్‌ను అమలు చేసేలా ఉద్యోగం సంఘాలు పెద్దఎత్తున ఉద్యమించాలని.. వారికి తెదేపా అండగా ఉంటుందన్నారు. 2024లో జగన్ ఆటలు సాగవని.. 160 సీట్లతో తెలుగుదేశం పార్టీ బ్రహ్మాండమైన విజయం సాధించబోతుందని స్పష్టం చేశారు. చేసిన పాపాలకు జగన్ అనుభవించక తప్పదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జువ్వాజి మదన్ మోహన్ మరియు పసుమర్రు గ్రామ నాయకులు, కార్యకర్తలు పలువురు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్..

కేసు నమోదు చేసి మద్యం బాట్టిలు స్వాధీనం చేసుకున్న ఎస్సై పులి.రాజేష్



**శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా కంభం మండలంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.స్థానిక ఎస్సై పులి.రాజేష్ తనకి అందిన సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో కలసి అక్రమ మద్యంతో వెళ్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపిన అనంతరం కేసు నమోదు చేశారు.పట్టుబడిన మద్యం వివరాలు (బ్రిలియంట్ బ్లెండ్ (సుప్పీరియర్ గ్రైన్ విస్కీ) (180 ఎం.ఎల్) సీసాలు 30, కింగ్ఫిషర్ (650 ఎం.ఎల్) బీరు సీసాలు 12 గా ఎస్సై పులి.రాజేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై పులి.రాజేష్ మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా అక్రమ మద్యం అమ్మటం లేక తరలించటం నేరం అన్నారు.తమ పరిధిలో చట్టానికి వ్యతిరేకంగా ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించినా ఉపేక్షించేది లేదని కఠినమైన శిక్ష్యలకు అర్హులు అవుతారని తెలిపారు.కంభం మండల పరిధిలో ప్రజలు న్యాయానికి కట్టుబడి ఉండాలని, శాంతి భద్రతలకు కానీ చట్ట పరమైన నియమ నిబంధనలకు కానీ విఘాతం కలిగించే ప్రయత్నాలు చేస్తే చట్ట పరంగా కఠిన మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చిలకలూరిపేట అడ్డరోడ్ సెంటర్లో గల బస్సు షెడ్యూల్ నిర్మించాలని జనసేన పార్టీ నాయకులు తోట రాజా రమేష్ వివిధ శాఖ ఆఫీసర్లు కలవడం జరిగింది



**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్ వద్ద ఉన్న బస్సు షెల్టర్ ను పునరుద్ధరించాలని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోటరాజ రమేష్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులను జనసేన పార్టీ నాయకులు శుక్రవారం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ రాంబాబు గారిని కలిసి ఆర్టీసీ బస్సులు బస్ షెల్టర్ వద్దనే ప్రయాణికులకు సౌకర్యార్థం నిలుపుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గోవిందరావు కలిసి బస్ షెల్టర్ నిర్మాణం కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం చిలకలూరిపేట పట్టణ ఎస్సై మోహన్ గారిని కలిసి అడ్డరోడ్డు సెంటర్లో ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. అధికారులను కలిసిన వారిలో జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, చిలకలూరిపేట మండల అధ్యక్షుడు పఠాన్ ఖాదర్ బాషా, చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హసన్, సాంబ, కూరపాటి శివశంకర్, జానీ భాష, పసుపులేటి సాయి తదితరులు ఉన్నారు.



**శుభ తెలంగాణ :**వైఎస్ఆర్సిపి నాదెండ్ల మండల ప్రచార కమిటీ అధ్యక్షులు, యువజన విభాగం మాజీ అధ్యక్షులు దడదాసుల శరత్ గురువారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజా రమేష్ గారి ఆధ్వర్యంలో పిఎసి చైర్మన్ నాదెండ్ల.మనోహర్ గారి సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వీరితోపాటు రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి %+.ఐ%. నాయుడు గారు, నాదెండ్ల గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు శీలం బాజీ గారు షేక్ వలి నక్క శ్రీనివాసరావు శీలం మంగారావు దడదాసుల నారాయణస్వామి వేల్పుల నాగరాజు నాగిశెట్టి సాంబశివరావు తదితరులకు నాదెండ్ల మనోహర్ సమక్షంలో పార్టీలో చేరారు వీరిని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదే.వెంకటేశ్వరరావు ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు

# జగనన్న ఆరోగ్య సురక్ష ఓ అద్భుతం

**శుభ తెలంగాణ :**ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనల్లోంచి పుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతో అద్భుతమైనదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. ఈ నెల 30 వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మంత్రి విడదల రజిని గారు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువే చేసే వీలు ఏర్పడిందని చెప్పారు. బాధ్యతగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం అందరిపైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ జె.నివాస్ గారు,ఆరోగ్యశ్రీ సీఈవో హరీంద్రప్రసాద్ డీహెచ్ రామిరెడ్డి గారు ఉన్నతాధికారులు పాల్గొన్నారు...



Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com